గోలకొండ పత్రిక
హైదరాబాదు (దక్కన్)

చందా వివరాలు:
సంవత్సరమునకు రు. 25-0-0
అర్ధ " 13-0-0
మూడుమాసాలకు 6-12-0
సంపుటము 11
సంచిక 68
పేజీలు 4
విడిపత్రిక 0-1-0

హైదరాబాద్ 13-3-1957 బుధవారం

తెలంగాణ జాతీయ దినపత్రిక

Estd 1925 Reg 45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

13-3-57

100726

ప్రకటన
ప్రఖ్యాత బొంబాయి "దస్తూర్" వారు విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, క్లీడర్కు, మెకానిక్ వారికి సెంట్రల్ రైల్వే ఉద్యోగులకు బల్వారము మొదలైన నేత్ర రోగముల నిమిత్త పరిపూర్ణ సలోచనములతో ప్రత్యేక కన్నిమను ఇప్పుడు ఇస్తున్నారు.
గమనిక:- సలోచనలకు ఆర్డరు ఇచ్చిన వారికి పరీక్షా సుంకం లేదు.
"దస్తూర్" ఆప్టిమిక్ రిఫ్రాక్షన్ క్లినిక్.
87-డి సరోజినీదేవీరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6136:

నగరంలో కాంగ్రెసుకు అఖండవిజయం

అసెంబ్లీకి వి.బి. రాజు, ఎక్బోటే, వాసుదేవనాయక్‌ల ఎన్నిక

మలక్‌పేటనుండి మీర్‌అహ్మద్‌అలీఖాన్, సికింద్రాబాద్‌లో కె.ఎస్. నారాయణ గెల్పు

జిల్లాలనుండి అచ్యుతారెడ్డి, జనార్దనరెడ్డి, దావర్ హుసేన్, వెంకటేశ్వరరావుల విజయంకూడ

హైదరాబాద్, మార్చి 12

ఆంధ్ర ప్రదేశ్ రాజధానీ నగరంలో నేడు ఫలితాలు ప్రకటించబడిన అసెంబ్లీ నియోజక వర్గాలన్నిటిలోనూ కాంగ్రెసు అభ్యర్థులు అఖండ విజయాన్ని పొందారు. హైదరాబాద్ నగర నియోజక వర్గాలనుండి కార్మిక, వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ వి. బి. రాజు, నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వాసుదేవ నాయక్, మాజీ మంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే, సికింద్రాబాద్ నగర నియోజక వర్గంనుండి శ్రీ కె. ఎస్. నారాయణ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నుకోబడినారు. కోడంగల్ నుండి శ్రీ అచ్యుతారెడ్డి, మెదక్‌నుండి శ్రీ వెంకటేశ్వరరావు (కాంగ్రెసు అభ్యర్థులు) గెలుపొందారు.

నాగర్ కర్నూలు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జనార్దనరెడ్డి (ప్రస్తుత లోకసభ సభ్యులు) గెలుపొందినట్లు నేటి రాత్రి తెలియవచ్చింది. నిజామాబాదు నియోజక వర్గంనుండి కూడ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దావర్ హుసేన్ తిరిగి శాసనసభకు ఎన్నుకోబడినారు. అయితే ఈ నియోజక వర్గంలో ఓట్ల వివరాలు ఇంకా తెలియలేదు.

పాల్వంచలో శ్రీ కె. సుదర్శనరావు (కాం) గెలుపొందినట్లు. అయితే ఆదిలాబాదులో పి-డి-ఎఫ్ అభ్యర్థి శ్రీ [illegible] నాథరావు, భువనగిరిలో [illegible] రావి నారాయణరెడ్డి (పి. డి. ఎఫ్.) కూడ గెలుపొందారు.

ఓట్ల లెక్కింపు పనియంతా ఇంకా సివిల్ కోర్టాలయంవద్ద పెద్ద జనసమూహం చేరుతుంది. శ్రీ వి. బి. రాజు గెలుపొందినట్లు ప్రకటించబడగానే అక్కడ చేరిన ప్రజలు హర్షధ్వానాలు చేశారు. అక్షణంలో అక్కడికి అయన ప్రవేశించాలని ప్రజలు కోరగా శ్రీ రాజు క్లుప్తమైన ప్రసంగం చేస్తూ తనను బలపర్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను, గెలుపొందిన యితర సభ్యులు యిక ముందు కూడ ప్రజాభ్యుదయానికి కృషి చేయగలమని అయన వాగ్దానం చేశారు. ప్రజలు కూడ కాంగ్రెసును బలపర్చాలని శ్రీ రాజు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వి. బి. రాజు, గోపాలరావు ఎక్బోటే, వాసుదేవ నాయక్, మీర్ అహ్మద్‌అలీఖాన్‌లను అయా నియోజక వర్గాలలో ప్రజలు పొగిడారు. వారి విజయానికి దోహదంచేసిన నగర కాంగ్రెసు ఎన్నికల కమిటీ అధ్యక్షుడు పండిట్ నరేంద్రజీని అందరూ అభినందించారు.

శ్రీ వాసుదేవ నాయక్‌లో పోటీ చేసిన వారందరికీ డిపాజిట్లు పోయినవి. ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు 37,283. పోలైన ఓట్లు 14,951 చెల్లని ఓట్లు 2.

వాసుదేవనాయక్ (కాంగ్రెస్) 10,958.
[illegible] స్వామి (స్వ) 2,038.
లక్ష్మణరావు (స్వ) 1,033.
వెంకటరంగం నాయుడు (ప్ర. సో) 920.

గోపాలరావు ఎక్బోటే గెలుపు

హైకోర్టు నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థియైన మాజీమంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే శాసనసభకు ఎన్నుకోబడినారు. ఓట్ల వివరాలు:

మొత్తంఓట్లు 42,955. పోలైన ఓట్లు 16 589 చెల్లనిఓట్లు 2

గోపాలరావు ఎక్బోటే (కాం) 11,037.

డా॥ ఎస్-ఎం అయనూర్య (స్వ) 2 951.

ఉస్మాన్‌అలీఖాన్ (స్వ) 1,538

ఠాకూర్ ఉమరావుసింగ్ (స్వ) 363.

సత్యనారాయణగుప్త (స్వ) 648

మీర్ అహ్మద్ అలీఖాన్‌లో ఎన్నిక

మలక్‌పేట నియోజకవర్గంనుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన మీర్ అహ్మద్‌అలీఖాన్ (కాం) ఇరువురు స్వతంత్రులను, ఒక పి. డి. ఎఫ్ మహిళా అభ్యర్థినీ ఓడించారు ఓట్ల వివరాలిచ్చి:

మొత్తం ఓట్లు 39,134. పోలైన ఓట్లు 15,987, చెల్లని ఓట్లు 2

మీర్ అహ్మద్‌అలీఖాన్ (కాం) 7,693 సయ్యద్ హసన్ (స్వ) 3,268 శ్రీమతి ఖాతిజా బేగం (పి. డి. ఎఫ్ (3,883 వి. నరసింహరావు శర్మ (స్వ) 1,153.

కోడంగల్ నుండి శ్రీ అచ్యుతారెడ్డి విజయం

కోడంగల్ నియోజక వర్గంనుండి శ్రీ అచ్యుతారెడ్డి (కాం) శాసనసభకు ఎన్నుకోబడినారు. ఓట్ల వివరాలు:

మొత్తం ఓటర్ల సంఖ్య 55,341. పోలైన ఓట్లు 21,150.

అచ్యుతారెడ్డి (కాం) 9,502
నరసింహరావు (పి. డి. ఎఫ్) 6,805
దత్తాత్రేయరావు (స. సో.) 3,843.

సికింద్రాబాద్

కె. ఎస్. నారాయణ గెల్పు

సికింద్రాబాద్ నగర నియోజక వర్గంనుండి శ్రీ కె- ఎస్- నారాయణ (కాం) శాసన సభకు ఎన్నికైనారు. ఓట్ల వివరాలిచ్చి.

మొత్తం ఓట్లు 54,458, పోలైన ఓట్లు 20,(8).

కె- ఎస్- నారాయణ (కాం) 14,475 కె- వెంకటేశం (కమ్యూ-సో) 4 024 వి- మల్లికార్జునరావు (స్వ) 1,581 శ్రీ మల్లికార్జునరావు డిపాజిట్టును కోల్పోయారు.

మెదక్‌లో శ్రీ వెంకటేశ్వరరావు విజయం

మెదక్ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెంకటేశ్వరరావు శాసనసభకు ఎన్నికైనారు. ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు 52,371. పోలైన ఓట్లు 26,384.

వెంకటేశ్వరరావు (కాం) 10,564 కిషన్ (పి-డి-ఎఫ్-) 7,224 సోమలింగం (స్వ) 8,550

శ్రీ వి- బి- రాజు విజయం

కార్మిక వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రి శ్రీ వి- బి రాజు అసిఫ్‌నగర్ నియోజక వర్గంనుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నుకోబడినారు. అయనతో పోటీ చేసిన యిరువురు ముస్లిం అభ్యర్థులకు డిపాజిట్లు దక్కలేదు.

మొత్తం ఓట్లు 41,236 పోలైన ఓట్లు 19 955.

వి- బి- రాజు (కాం) 10 668 వందేమాతరం రామచంద్రరావు (కాం) 7 080 అబ్దుల్ రహమాన్ (స్వ) 2,185 అబ్దుల్ రషీద్ (కమ్యూ-సో) 601

పాల్వంచలో సుదర్శన్ గెల్పు

పాల్వంచ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె సుదర్శనరావు శాసనసభకు ఎన్నుకోబడినారు- ఓట్ల వివరాలిచ్చి:

మొత్తం ఓట్లు 39,134. పోలైన ఓట్లు 15,987, చెల్లని ఓట్లు 2

మీర్ అహ్మద్‌అలీఖాన్ (కాం) 7,693 సయ్యద్ హసన్ (స్వ) 3,268 శ్రీమతి ఖాతిజా బేగం (పి. డి. ఎఫ్ (3,883 వి. నరసింహరావు శర్మ (స్వ) 1,153.

కోడంగల్ నుండి

శ్రీ అచ్యుతారెడ్డి విజయం

కోడంగల్ నియోజక వర్గంనుండి శ్రీ అచ్యుతారెడ్డి (కాం) శాసనసభకు ఎన్నుకోబడినారు. ఓట్ల వివరాలు:

మొత్తం ఓటర్ల సంఖ్య 55,341. పోలైన ఓట్లు 21,150.

అచ్యుతారెడ్డి (కాం) 9,502
నరసింహరావు (పి. డి. ఎఫ్) 6,805
దత్తాత్రేయరావు (స. సో.) 3,843.

సికింద్రాబాద్

కె. ఎస్. నారాయణ గెల్పు

సికింద్రాబాద్ నగర నియోజక వర్గంనుండి శ్రీ కె- ఎస్- నారాయణ (కాం) శాసన సభకు ఎన్నికైనారు. ఓట్ల వివరాలిచ్చి.

మొత్తం ఓట్లు 54,458, పోలైన ఓట్లు 20,(8).

కె- ఎస్- నారాయణ (కాం) 14,475 కె- వెంకటేశం (కమ్యూ-సో) 4 024 వి- మల్లికార్జునరావు (స్వ) 1,581 శ్రీ మల్లికార్జునరావు డిపాజిట్టును కోల్పోయారు.

మెదక్‌లో శ్రీ వెంకటేశ్వరరావు విజయం

మెదక్ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెంకటేశ్వరరావు శాసనసభకు ఎన్నికైనారు. ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు 52,371. పోలైన ఓట్లు 26,384.

వెంకటేశ్వరరావు (కాం) 10,564 కిషన్ (పి-డి-ఎఫ్-) 7,224 సోమలింగం (స్వ) 8,550

శ్రీ వి- బి- రాజు విజయం

కార్మిక వాణిజ్య పరిశ్రమల శాఖామంత్రి శ్రీ వి- బి రాజు అసిఫ్‌నగర్ నియోజక వర్గంనుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నుకోబడినారు. అయనతో పోటీ

గోపాలరావు ఎక్బోటే

వి. బి. రాజు



కె. ఎస్. నారాయణ

నాగర్ కర్నూలులో

శ్రీ జనార్దనరెడ్డి విజయం

నాగర్ కర్నూలు ఉపనియోజక నియోజక వర్గంలో జనరల్ సీటులో శ్రీ జనార్దన రెడ్డి [కాం] ఎన్నుకోబడినారు- రిజర్వుడు స్థానంలో శ్రీ మహేంద్ర నాథ్ [కాం] పోటీ లేకుండానే ఎన్నుకోబడటం పొరపాటుకు విడికమే- ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు 1,17,338.
పోలైన ఓట్లు 53,991
చెల్లని ఓట్లు 4.
జనార్దనరెడ్డి (కాం) 26,743
కాలస్వామి గుప్త 20 009
పదాశివరావు (స) సో, 7,235.

ఆదిలాబాద్‌లో కమ్యూనిస్టు గెల్పు

ఆదిలాబాద్ నియోజక వర్గంలో ఓట్లగొడ్డి మెజార్టీతో పి-డి-ఎఫ్ అభ్యర్థి గెలుపొందినారు. ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు 55,441.
పోలైన ఓట్లు 30,119
చెల్లని ఓట్లు 1.
రంగనాథ రావు (పి-డి ఎఫ్) 15 239
భోజరెడ్డి (కాం) 14,888.

భువనగిరిలో రావి విజయం

హైదరాబాద్, మార్చి 12

కమ్యూనిస్టు నాయకుడు, ప్రస్తుత లోకసభ సభ్యుడు అయిన శ్రీ రావి నారాయణరెడ్డి నల్లగొండజిల్లా భువనగిరి నియోజక వర్గంనుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభకు ఎన్నుకోబడినట్లు కమ్యూనిస్టు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

పి-డి-ఎఫ్ టికెట్‌పై భూదానోద్యమ జనకుడు శ్రీ వి రామచంద్రారెడ్డి (కాంగ్రెస్)లో పోటీ చేసిన శ్రీ రావికి సుమారు 8 వేల ఓట్లు మెజార్టీ లభించినట్లు ఆ వర్గాలు పేర్కొంటున్నవి- జనసంఘ అభ్యర్థికి ఆ నియోజక వర్గంలో డిపాజిట్టు పోయింది.

(యు-పి-ఐ)

లోకసభకు వినాయకరావు ఎన్నికయ్యే సూచన

ఇప్పటికి లెక్కించబడిన ఓట్లలో నాల్గింట మూడువంతులు ఆయనకే లభించిన వైనం

హైదరాబాద్, మార్చి 12

హైదరాబాద్ పార్లమెంటరీ నియోజక వర్గంలో నేటి సాయంత్రం ఓట్ల లెక్కింపు వాయిదా వేసినప్పటికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వినాయకరావు విద్యాలంకార్‌కు 37,473 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థులు శ్రీ సి. శ్రీకిషన్ (స్వ) కు 6,800 ఓట్లు, ప్రొ॥ కిషన్‌చంద్ (ప్ర. సో) కు 5,071 ఓట్లు మాత్రమే వచ్చినవి.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయపరంపర

బొంబాయి విద్యా, కార్మిక మంత్రుల గెల్పు

ఒరిస్సా, రాజస్థాన్ మంత్రులవిజయంకూడ

న్యూఢిల్లీ, మార్చి 12

కేరళలో కమ్యూనిస్టుపార్టీ, ఒరిస్సాలో గణతంత్ర పరిషత్తు మరికొన్ని స్థానాలను సంపాదించుకొన్నా, బొంబాయి నగర నియోజక వర్గాలలో నేడు ఫలితాలు వెల్లడియైన 12 నియోజక వర్గాలలో 7 సంయుక్త మహారాష్ట్ర సమితికి లభించినా, బెంగాల్, బీహార్, మైసూర్, మద్రాసు మున్నగు యితర రాష్ట్రాలలో కాంగ్రెసుకు నేడు అత్యధిక స్థానాలు లభించినవి.

బొంబాయి విద్యామంత్రి శ్రీ కాంతిలాల్ షా, కార్మిక మంత్రి శ్రీ దీక్షదయాల్‌గుప్త నేడు బొంబాయి శాసన సభకు ఎన్నికైన వారిలో ముఖ్యులు. ఇంకనూ బీహార్, బెంగాల్, కేరళ, మద్రాసు శాసన సభలకు నేడు ఫలితాలు ప్రకటించబడిన స్థానాలలో ఎక్కువగా కాంగ్రెసు సభ్యులే గెలుపొందారు.

పూర్లా అంధేరీ నియోజక వర్గంలో బొంబాయి విద్యామంత్రి శ్రీ కాంతిలాల్ షా సంయుక్త మహారాష్ట్ర సమితి అభ్యర్థి శ్రీ ఘరండ్ [కమ్యూ-సో] కు 7 వేల ఓట్ల మెజార్టీతో ఓడించారు. బొంబాయి మేయర్ శ్రీ అబ్దుల్‌ఖాదర్ [కాం] సమితి అభ్యర్థి సావార్కర్‌ను, సోషలిస్టు అభ్యర్థిని ఓడించారు. బొంబాయి కార్మిక మంత్రి శ్రీ దీక్షదయాల్ గుప్త సమితి అభ్యర్థి పద్మధరుని 692 ఓట్ల మెజారిటీతో నాగపూర్ నియోజక వర్గంలో ఓడించారు.

సంయుక్త మహారాష్ట్ర సమితి తరపున పోటీ చేసిన మాజీ బొంబాయి ఉపమంత్రి డా॥ టి- ఆర్- పరవాసి దాదర్ నియోజక వర్గములో శ్రీమతి యమునాబాయి [కాం] ను ఓడించారు.

కేరళలో

కేరళ ఎన్నికలలో నేడు కాంగ్రెసుకు నాలుగు సీట్లు, కమ్యూనిస్టు పార్టీకి ఒక స్థానం లభించినవి. ముస్లింలీగ్ మరో స్థానాన్ని సంపాదించుకొన్నది. ఇప్పటికి ప్రకటించబడిన 80 అసెంబ్లీ స్థానాలలో కమ్యూనిస్టు 37, కాంగ్రెసు 30, పి-ఎస్-పి 5, స్వతంత్రులు 3, ముస్లింలీగ్ 2 స్థానాలను పొందారు.

ఒరిస్సాలో

గణతంత్ర పరిషత్తు నాయకుడైన కలహండి సంస్థానాధీశుడు పట్టాభిషేకదేవ్ నేడు 25 వేల మెజార్టీతో ఒరిస్సా శాసనసభకు ఎన్నికైనారు. ఇంతవరకూ ఫలితాలు ప్రకటించబడిన 78 స్థానాలలో కాంగ్రెసుకు 34, సమత్తుకు 27 స్థానాలలభించినవి.

మద్రాసులో యిక 9 స్థానాలు లభిస్తే కాంగ్రెసుకు మెజార్టీ

మద్రాసు శాసనసభకు మరి ఆరుగురు కాంగ్రెసు అభ్యర్థులు ఎన్నికైనారు. మరో 9 స్థానాలు లభిస్తే రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసుకు పరిపూర్ణ మెజార్టీ వస్తుంది- నేడు వెలువడిన స్థానాలు కాంగ్రెసుకు లభించినవి-

దేశంలోని వివిధ శాసన సభలలోని మొత్తం నియోజక వర్గాలలో సుమారు సగభాగం ఫలితాలు నేటి రా॥ 39 వరకూ ప్రకటించబడినవి-

మంత్రుల విజయాలు

నేడు గెలుపొందిన వారిలో బొంబాయి విద్యామంత్రి కాంతిలాల్ షా, కార్మిక మంత్రి దీక్షదయాల్ గుప్త, ఒరిస్సా పబ్లిక్ వర్క్స్ మంత్రి రాధానాథ్, రాష్ట్ర రాజస్థాన్ స్థానిక స్వపరిపాలనా మంత్రి బద్రి పసాద్ గుప్త, ఆంధ్ర పరిశ్రమల మంత్రి శ్రీ వి- బి- రాజు గలరు-

డా॥ ఖరే ఓటమి

హిందూ మహాసభ నాయకుడు డా॥ ఎస్- బి- ఖరేను నాగపూర్‌లో కాంగ్రెసు అభ్యర్థి ఓడించారు-

ఘనపూర్‌లో కాంగ్రెసు విజయం

వరంగల్ జిల్లా ఘనపూర్ నియోజక వర్గంనుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చేకి శేషరెడ్డి [కాం] శాసన సభకు ఎన్నుకోబడ్డారు. ఓట్ల వివరాలు.

మొత్తం ఓట్లు 45 689-
పోలైన ఓట్లు 23,245-
చెల్లని ఓట్లు 2-
చేకి శేషరెడ్డి [కాం] 16,930
చింతల రామకృష్ణారెడ్డి [పి-డి-ఎఫ్] 11,345.

నకరకల్, జాకల్‌లలో

నల్లగొండజిల్లా నకరకల్ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కంచిశెట్టి వెంకట్రామారావుకు 13 405 ఓట్లు రాగా పి-డి-ఎఫ్ అభ్యర్థి శ్రీ తర్నపిల్లి కంక 20,763 ఓట్లు వచ్చినవి- ఫర్నపిల్లి గెలుపొందారు. పీడ్డకూ ప్రస్తుత శాసనసభాధ్యక్షుడే. మొత్తం ఓట్లు 57,675, పోలైనవి 34,168.

నిజామాబాద్‌జిల్లా జాక్రాన్ నియోజక వర్గంలో శ్రీ మాధవరావు (స్వతంత్ర), ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ ఎస్-ఎల్ శాస్త్రి (కాంగ్రెసు)ను ఓడించారు.

మొత్తం ఓట్లు 50,724, పోలైనవి 19 852 మాధవరావు 10,233, ఎస్-ఎల్. శాస్త్రి 9,519.

లోకసభకు ఎన్నికలు కాంగ్రెస్ విజయాలు

న్యూఢిల్లీ, మార్చి 12

నేడు ఫలితాలు ప్రకటించబడిన 14 లోకసభ స్థానాలలో 12 కాంగ్రెసుకే లభించినవి- కేంద్ర కార్మిక పరిశ్రమల మంత్రి మనుభాయి షా, ఎలక్ట్రానిక్స్ మంత్రి జైసుఖ్‌లాల్ హాథీ.

కేంద్ర ఉక్కుపరిశ్రమ ఉపమంత్రి సతీశ్ చంద్ర, బల్వంతరాయ్ మెహతా, కన్నయ్యలాల్ ఖదివాలా, మనుభాయ్ షాహరీలాల్ భార్గవ ప్రొ॥ డి- ఎస్- శర్మ (కాం), పి- టి- పున్నూస్ (కమ్యూనిస్టు) శివ్‌నందన్‌లాల్ సక్సేనా (స్వ) గెలుపొందిన వారిలో గలరు-

ఇప్పటికి ప్రకటించబడిన 85 స్థానాలలో పార్టీల బలాబలాలు: కాంగ్రెస్ 66, ప్రజా సోషలిస్టు 6, కమ్యూనిస్టు 3, స్వతంత్రులు 10 —

అలహాబాద్‌లో నెహ్రూ ఓటింగ్

అలహాబాద్, మార్చి 12

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ ఉదయం రాజధాని నగరానికి దగ్గర ఉన్నటువంటి కళానగర్ ఇంటర్మీడియేట్ కళాశాలలో గల పోలింగ్ స్టేషన్‌లో తన ఓటు వేశారు. అయన కొంత లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధి ఉన్నారు. ప్రధాని ఓటు వేసిన సందర్భంలో అలీగఢ్ నుండి జిల్లా అధికారులు, పోలింగ్ ఉద్యోగులు హాజరయ్యారు.

ప్రధాని నెహ్రూ పోలింగ్ స్టేషన్‌కు వస్తారన్న వార్తని ప్రజలు అస్టేషన్ వద్ద విశేష సంఖ్యలో సమీకరించారు కాబట్టి అదుపులో ఉంచేందుకు పోలీసు ఏర్పాట్లు చేయబడ్డాయి.

ప్రధాని నెహ్రూ యీ ఉదయం 10 గంటలకు బ్రమూరీ విమానాశ్రయంలో విమానం దిగి నేరుగా ఆనంద భవనానికి వెళ్ళారు. కొంత సేపు విశ్రాంతి తీసుకొని అయన ఓటు వేయడానికి వెళ్లారు అయనకు పోలింగ్ స్టేషన్ చూడలేదు. కంగార్పడలేదు.

నెహ్రూ ఓటు వేసినప్పుడు ఇండియాలో జనరల్ ఎన్నికలను పరిశీలిస్తున్న నేపాల్ ఎన్నికల కమిషనర్ శ్రీనివర్ధనంపేర్ అక్కడేఉన్నారు-

ప్రధాని నెహ్రూ రేపు ఢిల్లీ వెళ్లనున్నారు-

గాలివానవల్ల వేగం

వేట్లలో ఒకని మృతి

పలువురికి గాయాలు

హైదరాబాద్, మార్చి 12

నిన్నటి గాలివానకు, ధూళి తుఫానుకు ఉత్తర నగరాలలో చాలాచోట్ల నష్టమైనట్లు తెలుస్తున్నది- వేగంగా ఒక రేకు ఎగిరిపోయి రోడ్డుపై నడుస్తున్న ముసిమీద పడటంవల్ల అతడు తక్షణమే చనిపోయాడు-

అనేక మామిడిచెట్లు కూలి పోయాయి-

లాలాగూడా కార్మికప్రాంతంలో ధూళి కన్ను కాన్పించక అనుమతి కార్మికులు రైలుకువెళ్ళి గ్రద్దుగోడ మూలో తీవ్రమైన గాయాలతో అనంతరం చేర్చబడ్డారు-

చెప్పగా ఆమె "లోకసభ సభ్యుడు లేకుంటే ఆయన పనులకు నేను ఓటు వేస్తాను" అని చెప్పి తన ఓటు వేసి వచ్చింది-

వియోల
పరిమళ ద్రవ్యములు
ఆహార పదార్థములు
ఐస్‌క్రీమ్
బిస్కట్లు
కస్టర్డ్ పౌడర్
ఎసెన్స్ వాటర్
మొదలగునవి.
MODY & CO.
265, PRINCESS ST. BOMBAY 2
మోడి & కంపెని
265. ప్రిన్సెస్‌వీధి బొంబాయి 2.

కొత్తగూడెం బొగ్గు గని ప్రాంతంలో

భూగర్భ పరిశోధనలు

న్యూఢిల్లీ, మార్చి 12

తెనకటి హైదరాబాదు రాష్ట్రములో కొత్తగూడెంబొగ్గుగనులప్రాంతంలో ఇటీవల జరిగిన భూగర్భ పరిశోధనల ఫలితంగా భూమిక్రిందనికి దిగువన 7 వందల అడుగుల లోతులో బొగ్గులుండగలదని తేలింది. అయితే ఈబొగ్గు ప్రాంతాలలో మూడుచోట్ల మాత్రమే బొగ్గును త్రవ్వడానికి వీలవుతుందని భూగర్భ పరిశోధన సంస్థ శాఖవారు నమర్పించిన నివేదికలో పేర్కొనబడింది.

ఈ ప్రాంతములో కొత్తగూడెం పట్టణానికి ఎక్కువగా బొగ్గు ఉత్పత్తి అవుతోంది ఇక్కడ నగటున నెలకు 67 వేల టన్నుల బొగ్గుఉత్పత్తి అవుతోంది.

కొత్తగూడానికి 25 మైళ్ళ దూరములో పశ్చిమాన్ని ఉన్న ఎల్లందు బొగ్గుగనిప్రాంతంలోకూడా భూగర్భ పరిశోధనలు సాగాయి.

అమెరికా పాలపొడి

ఇండియాచే 658,000 డాలర్లు విలువతో ఖరీదు

వాషింగ్టన్, మార్చి 11

ఇండియా ప్రభుత్వం అమెరికాలో అదనంగా సుమారు 658000 డాలర్ల విలువగల నాన్‌ఫాట్ పాలపొడిని ఇండియాకూ పాలకులకు ఖరీదు చేయడానికి అమెరికా వ్యవసాయశాఖ అథరైజేషన్ ప్రకటించింది.

క్రిందటి ఫిబ్రవరిలో ఇండియా ప్రభుత్వం 133,000 డాలర్లవిలువగల సరుకును ఇండియా ద్రవ్యంలో కొనడానికి చేసుకొన్న ఒప్పందాన్ని ఈ అథరైజేషన్ నవరిస్తున్నది.

ఈ నవరణ వలన ఇండియాకొన పాలపొడి మొత్తంలో 8,000 మెట్రిక్ టన్నులు హెచ్చుతుంది. ఈ సరుకును అమెరికా రేవులనుండి జూన్ 29 వరకు ఎక్కించడంపుతూ ఉంటారని శాఖవారు అన్నారు.

వడగండ్ల వానవల్ల బాలుని మృతి

నికింద్రాబాద్, మార్చి 12

నిన్న పెద్ద గాలి దుమారంతో వడగండ్లవాన పడినప్పుడు ఒక కర్టైలు నుండి పైకప్పు పడి బేగంపేట పోలీసులైన్స్‌వద్ద ఒక బాలుడు మరణించాడు.

నికింద్రాబాద్ నగరంలో పెద్దచోట్ల ఎలక్ట్రిక్ తీగలు దెబ్బతిని విద్యుత్ సరఫరా నిలిచింది. టెలిఫోన్ లైన్లు కూడా పనిచేయలేదు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో వ్యాయామవిద్య అభివృద్ధి కృషి

న్యూఢిల్లీ, మార్చి 12

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రిందవ్యాయామ విద్యకు కేటాయింపబడిన 50 లక్షల రూపాయల లోను సూచికి 33 పథకాలు వ్యాయామ విద్యాసంస్థలను పటిష్టం చేయడానికి వినియోగించాలని వ్యాయామ విద్యాకేంద్ర సలహా సంఘం సిఫారసు చేసింది.

భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోను వ్యాయామ విద్యాశిక్షణ నిచ్చే సంస్థలు ప్రస్తుతం ఇరవై ఉన్నాయనీ, దేశఅవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం వాటి అభివృద్ధికి ధన సహాయం చేయాలనీ, ప్రత్యేక ఉప సంఘం సిఫారసు చేసింది.

రిస్ట్‌వాచ్

రు. 8/- మాత్రమే



15 జాయల్స్ స్విస్‌మేడ్ రిస్టు వాచ్ 5 సం॥ గ్యారంటి చైన్ నిస్టంతో రు 8-/ మాత్రమే-

పోస్టేజి రు. 1-4-0 అధికం. వేలాదిమంది లాభపడియున్నారు. నచ్చనిరెడల డబ్బు వాపసు ఈ స్కీము అమెరికన్ పైన్‌నూబర్ హిల్‌మన్ ఫ్రాంచైజీకలుగుల అనుమతితనుకు ప్రవేశపెట్టబడినది-

Hillman Trading Co
(G P H)
Post Box 1099 DELHI

పంచాంగము నం॥ ఫాల్గుణ శు॥ ద్వాదశి రా. 6-38 పుష్య. ఉ. 7-48 ఉదయ. ఆదే). తె. 5-9 రా. వ. 7-11 మొ॥ 8-36 వరకు, నృసింహ ద్వాదశి.

సానుభూతి

మన సానుభూతి ఒక్క మానవులయెడల మాత్రమే గాక ప్రాణి మాత్రుల యెడల ఉంటూవున్నది ఏ ప్రాణి దుఃఖంలోవున్నా దానికి సహాయం చెయ్యాలని మన హృదయం సానుభూతితో తహ తహలాడుతుంది; కరిగిపోతుంది. అంతర్యామి అంశం సమానంగా మనలో లేకపోతే ఈ సానుభూతికి కారణము కనుపించదు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 మార్చి 13

బుధవారము

ఇండియా, ఇంగ్లండు సంబంధాలు

ఈమధ్య ఇంగ్లండు అవలంబించుచున్న భారత ప్రతికూల విధానము మరియు పాకిస్తాన్‌పట్ల పక్షపాతవైఖరి ఇండియా- ఇంగ్లండు దేశాలయొక్క పరస్పర సంబంధాలు చెడిపోవుటకు కారణభూతమయినవి. ఈ విషయమయి సంపూర్ణ బాధ్యత ప్రస్తుత ఇంగ్లండు ప్రభుత్వము వహించవలసియున్నది. కాశ్మీరు వ్యవహారములో ఇంగ్లండు తన పలుకుబడిని, యావచ్ఛక్తిని వినియోగించి, భారత దేశమునకు ప్రతికూలముగా పనిచేసి పాకిస్తాన్‌యొడల విపరీతమయిన పక్షపాతముతో వ్యవహరించినది. ఇది చాల శోచనీయమైన విషయము.

ఈబిట్టు వ్యవహారములో భారతదేశము ధైర్యముగా న్యాయముకొరకు పోరాడినందున భారతదేశముపై పగ దీర్చుకొను ప్రతీకార స్వభావము ఇంగ్లండు విధానములో స్పష్టముగా వెల్లడి యగుచున్నది. ఇది భారత ప్రజలకు అత్యంత సంతాపము కలుగజేసినది. ఈ సందర్భములో ఇంగ్లండు పత్రికలు సాగించిన దుష్ప్రచారము, దుర్విమర్శ ఉభయదేశాల మైత్రికి అపారమైన హాని కలిగించినవి. శ్రీ రాజగోపాలాచారివంటి పెద్దలైన రాజనీతి కోవిదులు గూడ భారతదేశము కామన్ వెల్తుండివిడిపోవలెనని ఉద్ఘాటించుటజరిగినది. శ్రీ రాజాజీ చెప్పినమాటలు ఇంగ్లండు ప్రజానీకము మరియు పత్రికలు గమనించవలసి యున్నది ఇంగ్లండు విధానములో మార్పు రాకపోయినచో ఉభయ దేశాల ప్రజల స్నేహమునకు భంగము వాటిల్లు ప్రమాదముగలదు.

ఈ మధ్యన ఇంగ్లండు రాజకీయ వేత్తలలో కొందరు యీ సత్యమును గ్రహించి ఇంగ్లండు ప్రభుత్వమును హెచ్చరించియున్నారు. ఇటువంటివారిలో కార్మిక పక్ష నాయకులైన శ్రీ బెవాన్ ముఖ్యులు. శ్రీ బెవాన్ వాస్తవ పరిస్థితిని వివరించి ఇంగ్లండుయొక్క అన్యాయమైన పక్షపాత వైఖరిని తీవ్రముగా విమర్శించి యున్నారు. ఇంగ్లండులోని కొన్ని వర్గాలయందు శ్రీ బెవాన్ వెల్లడిచేసిన భావాల ప్రభావము కొంత కనుపించుచున్నది. ఇంగ్లండు పార్లమెంటులో ప్రస్తుతము కార్మికపక్ష నభ్యుడుగానున్న క్రిస్టఫర్ మేహూగారు చేసిన హెచ్చరికలోని క్రిందివాక్యాలు గమనించదగియున్నవి. "...ఇంగ్లండులో భారత వ్యతిరేక ప్రచారము సర్వసామాన్యముగా జరుగుచున్నది. ఇంగ్లండు- ఇండియాలమధ్య విభేదాలకు కారణాలుమూడు. ఒకటి సూయజ్ కాలువ. రెండవది కాశ్మీరు సమస్య. మూడవది బగ్దాద్ ఒడంబడిక. ఈ అభిప్రాయ భేదాలు తీవ్రతరమయినచో ఇండియా, కామన్వెల్తునుండి విడిపోవు ప్రమాదము కలదు ఇండియా కామన్వెల్తునుండి విడిపోయినచో మరికొన్ని దేశాలు కూడ విడిపోవచ్చును. కామన్వెల్తులో క్రొత్త దేశాల ప్రవేశముగూడ సాధ్యము కాకపోవచ్చును. ఇట్లు జరిగినచో కామన్వెల్తుయొక్క బలము మరియు ప్రతిష్ఠ చాల తగ్గిపోగలదు." మిస్టర్ క్రిస్టఫర్ మేహు పూర్వము కొంత కాలము ఇంగ్లాండు విదేశాంగ శాఖలో పనిచేసియుండిరి. అందుచే వారి అభిప్రాయాలకు ప్రత్యేకమయిన విలువ గలదు. ఈ వ్యాసమును వారు 'స్టార్' అను పత్రికలో ప్రకటించి దీనికి "మనము భారతదేశము పట్ల వశప్రాయంగా వ్యవహరించరాదు." అను శీర్షిక నిచ్చియున్నారు.

మిస్టర్ అట్లీ ఇంగ్లండునకు ప్రధాన మంత్రిగా నున్నప్పుడు ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు నెలకొనినవి. అట్లీ ప్రభుత్వంపోయి నూతన ప్రభుత్వము యేర్పడిన తరువాత ఉభయ దేశాల మధ్య స్నేహసంబంధాలు క్రమక్రమముగా చెడిపోయినవి. ప్రస్తుతము పరిస్థితి మిక్కిలి అసంతృప్తికరముగా నున్నది. ఇండియాకు స్వాతంత్ర్యము రాకపూర్వం కన్సర్వేటివ్‌లు భారతదేశము యెడల ఏ విధమైన మనస్తత్వమును, వైఖరిని ప్రకటించి యుండిరో అప్పుడుకూడ అదే విధమగు మనస్తత్వము, వైఖరి కన్పట్టుచున్నది. ఉభయ దేశాల స్నేహసంబంధాల కొరకు ఇంగ్లాండు విధానములో మార్పు వచ్చుట అవసరము. బెవాన్, క్రిస్టఫర్ మేహు మొదలైన విజ్ఞుల హెచ్చరికల ఫలితాలు యెట్లుండునో చూడవలసి యున్నది.

జంటనగరాలలో పోలింగ్

దాదాపు నగభాగం ఓటర్లు పాల్గొన్న వైనం

హైదరాబాద్, మార్చి 12

దాదాపు అరులక్షలకు పైగా ఓటర్లుగల జంటనగరాలు నిన్న పోలింగ్‌కు వెళ్ళినవి. జంట నగరాల నుండి ఇద్దరు లోకసభ సదస్యులు కానకసభసభ్యులను ఎన్నుకొనుటకు జరిగిన ఈపోలింగ్ ఉదయం మందకొడిగా కొనసాగినదనీ, తరువాత క్రమేణా ఊపందుకుంటూ మధ్యాహ్నం మందకొడిగా సాగినదనీ.

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి కె-వి- నరసింగరావు, హెచ్-సి-సి- అధ్యక్షులు నరోత్తమరెడ్డి నగర కాంగ్రెసు ఎన్నికల కమిటీ చైర్మన్ పండిత్ నరేంద్రజీ కన్వీనర్ నర్సింగ్‌ప్రసాద్, కైస్వాల్ వివిధ నియోజక వర్గాలకు వెళ్ళి పోలింగ్ ఎలా జరుగుతున్నదీ చూశారు.

నగరపు మిగతా ప్రాంతాలలో కన్నయ్యాఖాన్‌పురా, అసిఫ్‌నగర్, మంగళ్ పేటలందు పోలింగ్ మందకొడిగానే జరిగింది. అసిఫ్‌నగర్ నియోజకవర్గంలో శ్రీ రాజా మరియు విఠాలదేవర్ రావు గారల మధ్య పోటీ తీవ్రంగా జరిగినది. ఈ నియోజక వర్గంలో కొన్నిచోట్ల 70 శాతం పోలింగ్ జరిగినది. ధూల్‌పేట ప్రాంతములో రామచందర్ రావుకు ఎక్కువగా ఓట్లు పోలయినవి.

భూసార రక్షణ

ప్రణాళికలకు భారతవ్యవసాయ పరిశోధకవంద్య ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 12

దేశంమొత్తంమీద భూసారసంరక్షణకు సంబంధించిన పదు క్రొత్త పరిశోధన ప్రణాళికలను భారతవ్యవసాయ పరిశోధనసంస్థ భూసారరక్షణ ఉపసంఘం ఆమోదించింది. దీనికి డా॥ ఎస్-పి- రాయ్ చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ ఉపసంఘం సమావేశములో బొంబాయి, పశ్చిమబెంగాల్ పంజాబ్, ఆగ్రా ప్రాంతాలలోని ఉప్పుభూములు, రవిజీ భూములలో భూసార రక్షణకు సంబంధించిన ప్రణాళికలను గురించి చర్చ జరిగింది. ఇప్పుడు అమలు జరుగుతున్న 22 పరిశోధన ప్రణాళికల ఫలితాలనుకూడా యీ సమావేశంలో సమీక్షించారు. కేంద్రంలోను, రాష్ట్రాలలోను జరుగుతున్న భూసార భౌతిక పరిశోధనలను వృద్ధిపరిచేందే సూక్ష్మజీవకణాలను గురించి జరుగుతున్న పరిశోధనలను మరింతపటిష్ఠంగా కొనసాగించాలని కూడా కమిటీవారు నిర్ణయించారు.

పశువ్యాధులపై పరిశోధన

పశువ్యాధుల నిరోధానికి దేశవ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలను గురించి ఇంతవరకు సాధింపబడిన అభివృద్ధిని గురించి భారతవ్యవసాయ పరిశోధనసంస్థ పశువ్యాధుల సంఘం శ్రీ యల్. నరాయ్ అధ్యక్షతన సమావేశమై చర్చించింది. దీని దేశంలో పశువులు, కోళ్ళు, మేకలు, గొర్రెలకు వచ్చే అంటువ్యాధిని గురించి ఇంతవరకు జరిగిన పరిశోధన ఫలితాలను సమీక్షించి యీ పరిశోధనలు కొనసాగిస్తున్న విద్యార్థులకు చేతనాలిచ్చే ప్రత్యేక ప్రణాళికను యథాశీఘ్రంగా మరికొంత కాలం అమలులో ఉంచాలని నిర్ణయించారు.

కేరళనుండి పి.ఎస్.పి. అభ్యర్థి

లోకసభకు ఎన్నిక

త్రివేంద్రమ్, మార్చి 12

కేరళలో లోకసభకు పి-ఎస్-పి- అడాకర్ నియోజక వర్గంనుండి లోగి విజయాన్ని సాధించినది.

అవి శక్తమద్రాస్ రాష్ట్రంలో ప్రజాసోషలిస్టు పార్టీఅభ్యర్థిగా వ్యవహరించిన డాక్టర్ కె-వి- మీనన్ ఈ నియోజక వర్గంనుండి ఎన్నికయినారు. ఈయన తన కాంగ్రెస్ ప్రత్యర్థిపై 18వేల ఓట్ల మెజారిటీని సాధించారు.

సికింద్రాబాద్ మునిసిపల్

కార్పొరేషన్ నమూనేశం మార్చి 20 వ తేదీన సాయంత్రం 4 గంటలకు

కార్పొరేషన్ ఆవరణలో జరుగగలదు.

సికింద్రాబాద్‌లో వడగండ్ల వాన, హైద్రాబాద్‌లో ధూళి తుఫాను

హైద్రాబాద్, మార్చి 12

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిన్న జిల్లా పోలింగ్‌పూర్తయింది. ఉభయ నగరాల్లోనూ పోలింగ్‌ను కొంతసేపు అటంకపరుస్తూ సికింద్రాబాదులో వడగండ్లవాన, హైద్రాబాద్‌లో ధూళి తుఫాను సంభవించాయి ఉభయనగరాలలోనూ విద్యుత్సరఫరా నడిపివలు, చెట్లు కూలిపోయాయి అనేక ప్రాంతాలలో విద్యుచ్ఛక్తికి అటంకం కల్పడింది కూడా. అనేక పోలింగుబూతుల తడిసి ఎగిరిపోయాయి. ఇండ్లపైకప్పులు కూడా కూలాయి.

కేరంబజారు నియోజక వర్గానికి సంబంధించిన పైన అట్టు కళాశాల లోని ఒక పోలింగ్‌బూతు ధూళితుఫానుకు ఎగిరిపోయినందున ఒక బాక్సు బిల్లు, ఇరువురు ఓటర్లు గాయపడ్డారు. ఎకౌంటెంట్స్ జనరల్ కార్యాలయములోను, మహర్సు ఆసియాలోను పెద్ద పెద్ద వృక్షాలు కూలిపోయాయి.

సికింద్రాబాద్‌లో నిన్న మధ్యాహ్నం 1-50 నుండి రెండు గంటల వరకు తీవ్రంగా వడగండ్లవాన కురిసింది. పెరేడ్‌గ్రౌండ్స్ అంతటా రెల్లు తివాసీ పరచినట్లయింది. ఈ రాళ్ళవానతో పాటు 90 మైళ్ళ వేగములో గాలి దుమారం కూడా సంభవించింది. పడిన వడగండ్లు పెద్ద పరిమాణంలోనే పడ్డాయి, కొన్ని 10 అంగుళాల వ్యాసం కలవి కూడా ఉండినవి. ఈ వడగండ్లు పడి పీథులలో దీపాలు అనేకం విరిగిపోయాయి రేసుకోర్సుగోడ ఒక ప్రక్క కొంత పడిపోయింది.

నిన్న హైదరాబాదు 16 డిగ్రీలకు తగ్గింది. 20 నిముషాలపాటు కురిసిన వర్షం 184 అంగుళాలని లెక్కలేర్చబడింది.

బోయగూడ పల్లి ప్రాంతంలో వడగండ్ల వల్ల చాలామందికి దెబ్బలుతగిలాయి కూడా- ఎక్కడా ప్రాణహానియు సంభవించలేదు. బజార్లన్నీ అలజడియారైపోయాయి. గ్రౌండ్ మీద ఏర్పాటు చేయబడిన ప్రకటన బోర్డులన్నీ కొట్టుకు పోయాయి.

మేడిచల్ తాలూకాలో రాళ్ళవాన

మూడిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: ఈనెల 7వ తేదీన జరిగిన ప్రమాదకరమగు వడగండ్ల వర్షానికి మేడిచల్ తాలూకా హైదరాబాద్ జిల్లాకు దెండిన ఈదిగువ గ్రామాలు అపారనష్టమునకు గురికావలసి వచ్చినవి. వాటిలో పేర్కొనదగినవి. అత్తాపల్లి దబీల్‌పురము, లింగాపురము, బుర్హాన్‌పేటెం, నూతనకల్లు, కోనాయపల్లి మైసిరెడ్డిపల్లి, రాంపల్లి, రాజాపల్లూరం, అప్పన్నపేట, యాములాల, రాంపల్లి, చీరాల, యాదగిరిపల్లి పరిసర ప్రాంతాలు రాళ్ళవాన కాటికిగురియైనవనంగిపైరులు మొత్తం నశించుటయేగాక పశువులుకూడా మరణించినవి.

ఈగ్రామాలకు అత్యవసర సహాయము పలయప్రాంతములోనుండి ప్రకటించి వడగండ్లవాన కాటికిపలన పట్టబడిన ప్రజల సహాయానికై ప్రభుత్వము వెంటనే చర్యలకు గైకొనగలదని ప్రజలు ఆశిస్తున్నారు. అనులు తమవద్దనున్న రోడ్డు రవాణా తమలు ఇతరములను నిర్మాణ కార్యములలో రైతు కూలీలకు తగు విధంగా జీవనోపాధి కల్పించగలరని ప్రభుత్వము కోరుతున్నారు. ఈ ప్రాంతములో జరుగుతున్న అభివృద్ధిపనులకు నాల్లో వంతు ధనం ప్రజలు యిచ్చుకోలేని పరిస్థితి యిప్పుడేర్పడినందున యీ ప్రాంతానికి ఈప్రమాదసహాయం రద్దుకరిచి ప్రభుత్వం పైపనులను స్వంత బాధ్యతపై అమలు జరుపగలదని జిల్లా కలెక్టరు చెయ్యవలసి యున్నారు.

పాలాల జాలూకాలో

నూనపల్లి (పాలాల తాలూకా) నుండి శ్రీ జి గోపాలకృష్ణారెడ్డిగారిలా వ్రాస్తున్నారు;

ఈప్రాంతములో యీసంవత్సరం అనిపించుటలు దుంతరోగములవలన చెడిపోయి రైతులకు తీరని నష్టములు సంభవించుటయే గాక ప్రస్తుతము పొగాకుతోటలు, మిరపతోటలు, లేక మొక్కజొన్న చేనులు నేర్యనుచేసి యుండిన ఆతోటలుచీడపీడ, మరియు ఇతర రోగములు తగిలి నిర్మూలనమునాండినవి. మిగిలిన తోటలుమున్నగునవి7వ తేదీ రాత్రి 8-30 స్మాత్తుగాజరిగిన వడగండ్ల వర్షమునే చెడిపోయినవి.

చేల రూపాయిల విలువ గల పొగాకు తోటలు, మిరప తోటలు తుక్కుతుక్కు అయినవి. దంట్లు మాత్రము మిగిలినవి. పొగాకు పన్ను పూర్తి మాఫీ గురించి ప్రభుత్వమునకు దరఖాస్తులు పంపుకొన్నాము. పశువులుకూడ వడగండ్ల దెబ్బవలన దనపోయినవి. ఫలవృక్షములు, కాటి చెట్లు మున్నగునవి యెన్నియో విరిగిపడినవి. గృహముల అద్దములు, పెంకులు [illegible] పైపులు కూడా దెబ్బ తిని యున్నవని భావించుచున్నారు.

రేడియో నాటికల పోటీల ఫలితాలు

శ్రీ ఎం. నాగభూషణంగారు వ్రాసిన 'కలశాపురం' నాటికకు ప్రథమ బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 12

19 భారతీయ భాషల్లో అఖిల భారతీయ రేడియో నిర్వహించిన నాటికల పోటీల ఫలితాలు ప్రకటింపబడ్డాయి. రేడియో నాటికలకు పైగా యీ పోటీకి పంపబడ్డాయి [illegible] భాషలోని ఉత్తమమైనవిగా యింపబడిన నాటికలకు మొదటి బహుమానం 250రెండవ బహుమానం 150 మూడవ బహుమానం 50మాత్రమే యిస్తారు. కాశ్మీరులోను, ఒరియాలోను నాటికలకు పోటీకి ప్రథమ బహుమానం రాలేదు. తెలుగులో శ్రీ యమ్. నాగభూషణంగారు రచించిన 'కలశాపురం' అన్న నాటికకు మొదటి బహుమానం వచ్చింది శ్రీయస్- వి- ఎల్- నరసింహారావుగారు రచించిన 'మాతృశ్రీ' నాటికకు రెండవ బహుమానం వచ్చింది. శ్రీ వి- సీతారాయణిగారు రచించిన 'రథం కదలింది' అన్న నాటికకు 3వ బహుమానం వచ్చింది

కేరళలో మరో కాంగ్రెసు విజయం

త్రివేంద్రం, మార్చి 12

కేరళ అసెంబ్లీకి యీనాడు జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

హైదరాబాద్, మార్చి 12

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు అన్నెట్టిపేట నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి.వి. పీతాంబరరావు తన పి-ఎస్-పి- ప్రత్యర్థి శ్రీ కాపూరావును ఓడించి విజయం పొందాడు.

వివరాలు ఇవి:-

పోలైన ఓట్లు 30713. [illegible] రావు (కాం) 1/780- శ్రీ [illegible] రావు (పి-ఎస్-పి-) 12933.

కడప పార్లమెంటరీ స్థానం

ఆంధ్రప్రాంతంనుండి కడప పార్లమెంటరీ నియోజకవర్గపు ప్రథమ ఫలితం నిన్న వెల్లడైనది. కమ్యూనిస్టు అభ్యర్థిని ఓడించి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి- రామిరెడ్డి గెలిచారు- వివరాలు ఇవి:

ఓటర్లసంఖ్య 453005, పోలైన ఓట్లు 197562- శ్రీ వి- రామిరెడ్డి (కాం) 101909, శ్రీ పి- ఈశ్వరరెడ్డి (కమ్యూ) 95653.

ప్రైవేటు రంగంలో బొగ్గు ఉత్పత్తి

ప్రణాళికలకు ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 12

22 బొగ్గు గనుల త్వరగా ప్రారంభించడానికి ఇండియా ప్రభుత్వం 22 గనుల యజమానులకు అనుమతులను మంజూరు చేసింది- 1957 ఫిబ్రవరిలో 25 క్రొత్త దరఖాస్తులు వచ్చాయి- మార్చి 21వ తేదీ నాటికి కేంద్ర బొగ్గుసంఘం దరఖాస్తులు నిలవ ఉన్నాయి-

ద్వితీయ ప్రణాళికా కాలంలో విదేశాలకి కోటిటన్నుల బొగ్గుపంపుటకు ప్రైవేటు గనులనుండి తవ్వితీయాలని నిర్ణయించబడిన సంగతి పాఠకులకు విదితమే- ఇందు నిమిత్తం అయా గనుల యజమానులు దాఖలు చేసిన ప్రణాళికలను పరిశీలించి కేంద్ర సంఘం సిఫార్సులు చేస్తుంది- వీటిపై ప్రభుత్వ నిర్ణయం బొగ్గు పరిశ్రమ దారులకు, గనుల యజమానులకు తెలియ పర్చబడుతుంది- ప్రైవేటు గనులలో త్రవ్వితీయబడిన బొగ్గును ఎప్పటికప్పుడు ఎగుమతి చేయడానికి తగు రవాణా సౌకర్యాలను కల్పించడానికి కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటోంది

జంటనగరాల ఓట్ల లెక్కింపు

కార్పొరేషన్ కార్యాలయాల్లో ప్రారంభం

హైదరాబాద్, మార్చి 12

హాయిదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గపు అభ్యర్థుల ఓట్ల లెక్కింపు నేటిమధ్యాహ్నం, సారంభమయినది. రేపు సగలవరకు ఓట్ల లెక్కింపు పూర్తికాగలదని భావించబడుతున్నది.

ఇంకా మారోజు ఆసిఫ్‌నగర్, మంగళ్ పేట, హైకోర్టు, సుల్తాన్‌బజార్ నియోజక వర్గాల ఓట్ల లెక్కింపు నూడా మొదలయినది.

సికింద్రాబాద్‌లోను హాయిదరాబాదులోను ఓట్లలెక్కింపు కార్పొరేషన్ ఆఫీసులో జరుగుతున్నది-

రేపు ముషీరాబాద్, యాఖుత్‌పూరా, పత్తర్‌గట్టి నియోజకవర్గాల ఓట్లు లెక్కింపు జరుగును. సికింద్రాబాద్ కంటోన్మెంటు ఓట్లు కూడా సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసులో లెక్కింపు జరుగును.

జాబ్లీహిల్స్ నియోజక వర్గపు ఓట్లు హాయిదరాబాద్ కూపు డిప్యూటి కలక్టర్ ఆఫీసులోలెక్కింపు జరుగును-

లక్నెట్టిపేటనుండి శ్రీ జి.వి. పీతాంబర రావు విజయం

కడప పార్లమెంటరీ స్థానానికి కూడా కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

హైదరాబాద్, మార్చి 12

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు లక్నెట్టిపేట నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి.వి. పీతాంబరరావు తన పి-ఎస్-పి- ప్రత్యర్థి శ్రీ కాపూరావును ఓడించి విజయం పొందాడు.

వివరాలు ఇవి:-

పోలైన ఓట్లు 30713. [illegible] రావు 10 శ్రీ జి-వి- పీతాంబరావు (కాం) 1/780- శ్రీ [illegible] రావు (పి-ఎస్-పి-) 12933.

కడప పార్లమెంటరీ స్థానం

ఆంధ్రప్రాంతంనుండి కడప పార్లమెంటరీ నియోజకవర్గపు ప్రథమ ఫలితం నిన్న వెల్లడైనది. కమ్యూనిస్టు అభ్యర్థిని ఓడించి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి- రామిరెడ్డి గెలిచారు- వివరాలు ఇవి:

ఓటర్లసంఖ్య 453005, పోలైన ఓట్లు 197562- శ్రీ వి- రామిరెడ్డి (కాం) 101909, శ్రీ పి- ఈశ్వరరెడ్డి (కమ్యూ) 95653.

ఇండియా నుండి అమెరికా దిగుమతులు

225 మిలియన్ డాలర్ల విలువగల వస్తువుల సంచయం

హైదరాబాదు, మార్చి 12

